నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023 | ADILABAD | పేజీలు : 8 PAGES



ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని హిందీ హై స్కూల్‌లో మొదటిసారి ఓటు వేసిన యువతి



సోన్ : ఎల్లపెల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



జైనథ్ : దీపాయిగూడలో బీఆర్ఎస్ ఆదిలాబాద్ అభ్యర్థి జోగు రామన్న



నేరడిగొండ : సిరా చుక్క చూపిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్, కుటుంబ సభ్యులు



భైంసా టౌన్ : సిరా చుక్క చూపిస్తున్న ముథోల్ అభ్యర్థి విఠల్ రెడ్డి



ఖానాపూర్ టౌన్ : ఓటు హక్కు వినియోగించుకుంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్

జైనథ్ మండలకేంద్రంలో ఓటు వేసేందుకు లైన్‌లో నిల్చున్న ఓటర్లు





# ఓటెత్తారు..

.. 2, మధ్యపేజీలో

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

- ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు, అధికారులు
- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు
- సమయానికి కేంద్రంలో ఉన్న వారు ఓటేశారు..
- భారీ సంఖ్యలో తరలివచ్చిన యువ ఓటర్లు
- ఉదయం మండకొడిగా.. మధ్యాహ్నం పెరిగిన ఓటర్లు..
- ఈవీఎంలు, వీవీ ప్యాట్లు స్ట్రాంగ్ రూంలకు తరలింపు

### ఎల్లుండే ఓట్ల లెక్కింపు..

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో** అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసింది. చెదురు మదురు ఘటనలు, అక్కడక్కడా ఈవీఎంలు మొరాయించడం మినహా ఏమి జరుగలేదు. ఉదయం పోలింగ్ మందకొడిగా సాగగా.. మధ్యాహ్నం వరకు పుంజుకుంది. నాలుగు గంటల వరకు ఆదిలాబాద్‌లో 73.58, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో 71.63, మంచిర్యాలలో 70.71, నిర్మల్‌లో 71.47 శాతం ఓటింగ్ నమోదైంది. కాగా, బీఆర్ఎస్ అభ్యర్థులు, అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వినియోగించుకున్నారు. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో నాలుగు గంటల వరకు.. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఐదు గంటల వరకు పోలింగ్ ముగిసింది. ఈ సమయంలో కేంద్రాలకు వచ్చి క్యూలో నిలబడ్డవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఓటింగ్ ముగిసిన వెంటనే సిబ్బంది ఈవీఎంలు, వీవీ ప్యాట్లను స్ట్రాంగ్ రూంలకు తరలించారు. అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయగా.. ఎల్లుండి(ఆదివారం) ఓట్లు లెక్కించనున్నారు.

*- మంచిర్యాల ప్రతినిధి/ఆదిలాబాద్, నవంబర్ 30(నమస్తే తెలంగాణ)*

### సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలవారీగా పోలింగ్ శాతం..

| | |
|---|---|
| ఆదిలాబాద్ | 73.58 |
| కుమ్రంభీం ఆసిఫాబాద్ | 71.63 |
| నిర్మల్ | 71.47 |
| మంచిర్యాల | 70.71 |

ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని టీటీడీసీలో స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తున్న ఈవీఎంలు





మంచిర్యాల స్ట్రాంగ్ రూం వద్ద పోలీసుల బందోబస్తు



లక్సెట్టిపేట మండలం సూరారంలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధురాలు

ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన సయ్యద్ మహబూబ్ అలీ కువైట్, ధోబీకాలనీకి చెందిన శ్యాంరాజ్ గౌడ్-మనోరమ అమెరికా నుంచి వచ్చి ఓటు వేశారు.

పెంబి మండలంలోని ఎంగ్లాపూర్ గ్రామస్తులు ఓటు వేయకుండా వంటావార్పు చేశారు. కాసిపేట మండలంలోని వరిపేటవాసులు పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. భీంపూర్ మండలంలోని గొల్లగఢ్, తాంసి గ్రామస్తులు పోలింగ్‌ను బహిష్కరించారు. అధికారులు సర్ది చెప్పడంతో ఓటేశారు.

ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్‌కు చెందిన చంద్రగిరి రాజన్న(65), మావల గ్రామానికి చెందిన తోకల గంగమ్మ(76) ఓటు వేయడానికి వచ్చి మృతిచెందారు.